సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 31 | మార్చి | 2025 | పేజీలు : 12




# ఉగాది సంబురం





## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విశ్వావసునామ కు ఘన స్వాగతం


### ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు

### పచ్చడి పంపిణీ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 30, మేజర్ న్యూస్ సూర్య, కష్టసు ఖాల కల యికలతో తీపి , చేదు జ్ఞాపకాల క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ జీవన గమనంలో ఎదురయ్యే వి విధ సంతోషాలు, సంబురాలు, వినో దాలు, విషాదాలు, తీపి, కారం , ఉప్పు, పులుపు, వగరు, చేదుల ప్రతి రూపమై, షడ్రుచుల సమ్మేళనమైన వెలు గులు పంచే విశ్వావసునామ మిగతా 2లో..



# ఈద్ ముబారక్



## నెల రోజుల పాటు కొనసాగించిన ఉప వాస దీక్షలు

ఇనుగుర్తి , మార్చి 30, మేజర్ న్యూస్, రంజాన్ మాసంలో చివరి ఘట్టమైన ఈద్-ఉల్ -ఫితర్ కు నగరంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. నెల రోజుల పాటు కఠోరమైన ఉప వాస దీక్షలు చేసిన ముస్లీం లు ఆదివారం సాయంత్రం దీక్షలను విరమించారు. ఇక సోమవారం రంజాన్ పండుగను జరుపు కొం టారు. రాత్రి నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ మిగతా 2లో..

---

## ఫ్రెండ్లీ పోలీస్... ప్రజలకే

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి కాదు

### సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

2లో









# ఈద్ ముబారక్

## నెల రోజుల పాటు కొనసాగించిన ఉప వాస దీక్షలు

మొదటి పేజీ తరువాయి..

పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు సిద్దమవుతున్నారు. ఈద్గాలకు వెళ్లి నమాజ్ ప్రార్థనల అనంతరం పరస్పరం ఈద్ ముబారక్ అంటూ శుభాకంక్షలు చెప్పుకుంటారు. అనంతరం ఇళ్ల లో స్నేహితులకు విందు ఏర్పాటు చేస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్గాలకు పెద్ద సం ఖ్యలో వచ్చే ముస్లీం ల కోసం ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో టెంట్లు వేయడంతో పాటు తాగునీరు సమకూ రుస్తున్నారు. రంజాన్ పండుగ రోజున ప్రత్యేకంగా సామూహి క ప్రా ర్థనలు నిర్వహించే మస్లీం లు తప్పని సరిగా నూతన వస్త్రాలు ధరించా లనే సంప్రదాయం వస్తుండడంతో వాటిని కొనుగోలు చేశారు.

# ఉగాది సంబురం

మొదటి పేజీ తరువాయి..

తెలుగు సంవత్సరానికి తెలుగు ప్రజలు ఆదివారం ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆది వారం నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జా మునే తలంటుస్నానం ఆచరించి, ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు పేర్చి, షడ్రుచులతో కూడిన నైవేద్యం సమర్పించిన అనంతరం కుటుంబ సమేతంగా సేవించారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తమ తమ రాశుల వారీగా తమకు రాబోయే ఏడాది ఏలా ఉంటుందో తెలుసుకోవడానికి ఆధునికులు సైతం పండితల ను, ఆర్చకులను వాకబు చేయడం కనిపించింది. భూత, భవిష్యత్ , వర్తమాన కాలాలు గురించి తెలియచేసే పంచాంగ శ్రవణానికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. ఉగాది పర్యదిన వేడుకల్లో ప్రత్యేకత సంతరిం చుకునే పంచాంగ శ్రవణాన్ని పండితులు రాశుల వారీగా వారి భవిష్యత్ ను వినిపించారు. ఆరుగాలం శ్రమించే అన్నదాతలు తమకు అండగా నిలిచే ప్రకృతిని ఆరాధించడంలో ముందే ఉంటారు. సాగులో చేదోడు వాదోడు గా ఉంటున్న ప్రాణులు, జీవం లేని పరికరాలను కూడా సమ దృష్టి తో చూస్తూ ఉగాది పండుగ రోజున పూజించారు. ఈ పర్వదినాన వ్యవసాయ పనులు షురూ చేస్తూ మంచి పంట దిగుబడి వస్తుందని అన్నదాతల నమ్మకం. అందుకే రైతులు వేకువజామున నిద్ర లేచి తల స్నానం ఆచరించి సంప్రదాయ దుస్తులు ధరించారు. చేలకు వెళ్లి సాగు పనిముట్ల తో పాటు ఆరక లేదా నాగలికి పూజలు చేశారు. పెరుగన్నం , బూరెలను



ప్రసాదంగా స్వీకరించారు. ఆరక కట్టి భూమిని దున్ని సాగు పనులు ప్రారంభించారు. ఏటా మాదిరిగా ఈసారి కూడా పండుగను సంప్రదాయబద్దకంగా జరుపుకున్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్... ప్రజలకే

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి కాదు

## సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్

## కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 30, మేజర్ సూర్య న్యూస్: ఫ్రెండ్లీ పోలీస్ అనేది సామాన్య ప్రజల కోసం మాత్రమేనని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ నూతన




సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజానీకానికి మేలైన సేవలను అందించేందుకు ఎస్పీ కిరణ్ ఖారే ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కాటారం నలుమూలల నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 63 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో వ్యాపారుల కృషి ఎనలేనిదని కొనియాడారు. కాటారం వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుందని నాలుగు మండలాలు నిత్యం కాటారం కేంద్రానికి ప్రజలు వస్తూ ఉంటారని, నిత్యం ఈ ప్రాంతం జన సందోహం ఉండడం తో ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు అవసరమని అన్నారు. పలిమెల మహా ముత్తారం మండలాలు సరిహద్దులు ఇతర రాష్ట్రాలతో కూడుకొని ఉన్నదని అక్కడ రాష్ట్రంలో ఏమైనా అలజడి జరిగిన ఈ ప్రాంతంతో అనుబంధం కూడా ఉంటుందని ఇలాంటి ప్రాంతంలో పోలీస్ సేవలు అభినందనీయమని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెట్టింగ్ యాప్, మా దరకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవ హరిస్తున్నట్లు తెలియజేశారు. సీఎం హోం మంత్రిత్వ శాఖను పర్యవేక్షిం చడంతో బెట్టింగ్ యాప్ ల పై పోలీసులు నిరంతరం నిఘ కొనసాగు తున్నట్లు తెలిపారు.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఒక వ్యక్తి కో ఒక వర్గానికో కాకుండా సామాన్య ప్రజలకు కోసమేనని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి కాదని హితువు పలికారు. గత ప్రభుత్వ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కొంతమందికి ఉపయోగపడిందని తెలిపారు.. ఈ ప్రాంతంలో బొగ్గు ,ఇసుక రవాణా జరగడంతో వాహనాల వేగ నియంత్రణ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. కాటారం ప్రాంతంలో ప్రభుత్వ భూమి తక్కువ ఉందని భూమి సేకరించి పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేస్తానని తెలిపారు. ఈ ప్రాంతం ఆర్థికంగా సామాజిక పరంగా విద్య పరంగా అభివృద్ధి దిశగా ప్రయత్నాలు



చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నేరల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఒక పోలీస్ 12 గంటలు పనిచేస్తే, ఒక సీసీ కెమెరా 24 గంటలు పనిచేస్తుందని, 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కాటారం ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ద్వారా వారినీ గుర్తించి పట్టుకున్నట్లు



తెలిపారు. కాటారం ప్రాంతంలోనే కాకుండా కాలేశ్వరం నుండి రేగొండ వరకు ఉన్న నేషనల్ హైవేపై సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ట్రెడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డి.ఎస్.పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సైలు ఆకుల శ్రీనివాస్, మహేందర్ యాదవ్, నరేష్, థామస్ రెడ్డి, ప్రవీణ్, మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహమ్మద్ రఫీ, శేఖర్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘనంగా ఉగాది సంబరాలు



## శ్వేతార్క లో ఘనంగా ఉగాది ప్రత్యేక పూజలు

### నేటి నుండి నవరాత్రులూ పూజలే

వరంగల్ లీగల్ మార్చి 30 :మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కాజీపేట శ్వేతార్క గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు స్వామివారి అభిషేకంతో ప్రారంభమై ప్రత్యేక పూజలు మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగగా స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.విశ్వావసు సంవత్సరంలో ఎలాంటి విఘ్నాలు లేకుండా అన్ని శుభాలే జరగాలని విగ్నేశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు చేసుకోగా, దేవాలయ ప్రధాన అర్చకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ పంచాంగ శ్రవణం ద్వారా భక్తులు ద్వాదశ రాశుల ఆదాయ వ్యయం, రాజ్య పూజ్య అవమానాల గురించి తెలుసుకున్నారు. ఈ క్రమంలో దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ సీతారాముల వారి సన్నిధిలో చైత్ర వసంత నవరాత్రి ఉత్సవాలను అర్చకులు ప్రారంభించారు. నేటి నుండి శ్రీరామనవమి వరకు శ్రీ రాములవారి సన్నిధిలో నిత్య తిథి పూజలు ,సామూహిక సుందరాకాండ, హనుమాన్ చాలీసా, రామరక్షా స్తోత్ర,లలిత, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణములు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలిపారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ భవనంలో మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ సిబ్బంది లక్కా రవి, దుర్గం సుధీర్, సాయి, గంటా శ్రీనివాసరావు, శ్రీనివాస్, పుల్యాల అరుణ్ రెడ్డి, సుధా, సందీప్, నాగలక్ష్మి, పద్మ రమేష్ తదితర భక్తులు ఆలయంలో స్వామివారి దర్శన, అన్నదాన నిర్వహణలో తమ సేవలను అందించారు.



## పలు ఆలయాల్లో సాంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు

గీసుగొండ మార్చి 30 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ విశ్వావసు తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను ప్రజలు సంప్రదాయబద్ధంగా,భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గీసుగొండ మండలంలోని పలు ఆలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సాయంత్రం ఆలయ అర్చకులు రామచార్యులు నూతన తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం చేశారు.ఈ నూతన సంవత్సం అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు,ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాసచార్యులు,ప్రముఖులు పాల్గొన్నారు.అనంతరం షడ్రుచుల తో తయారుచేసిన ఉగాది పచ్చడిని భక్తులకు పంచిపెట్టారు.పలు ఆలయాల్లో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి పంచాంగ శ్రవణం వినిపించారు.ఊకల్ హవేలీ లోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. ఎలుకుర్తి హవేలీలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు పురుషోత్తమ చారి పంచాంగ శ్రవణం వినిపించారు.కాగా వేకువజామునే ప్రజలు మామిడి,వేప తోరణాలు,పూలతో ఇళ్లను



అలంకరించి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని దేవతలకు నైవేద్యంగా సమర్పించి అందరికి పంపిణీ చేశారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికి ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# నేడు తాడిచెర్ల పిఏసిఎస్ సర్వ సభ్య సమావేశం

మల్హర్, మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య : తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం నేడు సోమవారం మధ్యాహ్నం 2-00 గంటలకు తాడిచెర్ల సొసైటీ సంఘ కార్యాలయంలో పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ప్రాథమిక సహకార సంఘం సిఈఓ కె సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సొసైటీ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు హాజరు కావాలని కోరారు.

# ఉగాది పర్వదినం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు

## స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

### భారీగా తరలివచ్చిన భక్తులు

గణపురం రూరల్ మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ఉగాది పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహిం



చారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి



రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారిని కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా



అలంకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ పి ప్రావిణ్య



హనుమకొండ ,మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: రంజాన్ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సహోదరులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కలెక్టర్ అభిలాషించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముస్లీం సహోదరులందరూ నిష్టతో తమ ఆరాధ్య దైవాన్ని ఆరాదీస్తు ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఇది వారి ఉపవాస దీక్షలకు ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 30 మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముస్లింలకు రంజాన్ పండుగ శుభా కాంక్షలు తెలియచేస్తూ ఆది వారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రం జాన్ పవిత్రమైన నెలగా, త్యాగం, భక్తి, సహనం, మానవతా విలువల ప్రతీ కగా నిలుస్తుందని అన్నారు. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలు సామాజిక సమగ్రతను పెంపొందిస్తాయని, అందరూ కలిసికట్టుగా సమాజంలో శాంతి, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రంజాన్ పండుగను ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

## ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



వరంగల్ టౌన్ మార్చి 30 ,మేజర్ న్యూస్ సూర్య: ముస్లిం సహో దరులకుగ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారా ణిఈద్- ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసమని, 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మేయర్ కోరారు. మహా నగర ప్రజలందరు సుభీక్షం గా సంపూర్ణ ఆరోగ్యం తో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లాహ్ ఆశీర్వాదాలు అందాలని మేయర్ ప్రార్థించారు.

# నేటితో ముగియనున్న వన్ టైం సెటిల్మెంట్ స్కీంను సద్వినియోగం చేసుకోండి

**కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే**

**నేడు సెలవురోజు కూడా సిటిజన్ సర్వీసు సెంటర్, మీసేవా కేంద్రాలు పని చేస్తాయి**

**బంపర్ ఆఫర్ స్కీమ్కు గడువు నేడు ఒక్క రోజు మాత్రమే**



వరంగల్ టౌన్, మార్చి 30, మేజర్ న్యూస్ సూర్య: నేటితో ముగియనున్నవన్ టైం సెటిల్మెంట్ గడువు ను నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో కోరారు. ఓ టి ఎస్ గడువు మార్చి 31 సోమవారం తో ముగుస్తున్నందుననేడు (మార్చి 31 తేదీ)రోజుసెలవుఉన్నను సిటిజన్ సర్వీసు సెంటర్,మీసేవాకేంద్రాలుపని చేస్తాయని, వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు.ముఖ్యంగా అధిక మొత్తం బకాయిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని 2024-25 వరకు గల పాత బకాయిలు, బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని అన్నారు. నగర ప్రజలుఈ బంపర్ ఆఫర్ను సద్వినియోగం చేసుకోని వర్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు గాని లేదా సిటిజన్ సర్వీసు సెంటర్, కార్యాలయ ఆన్లైన్ కౌంటర్ల ద్వారా, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా గాని లేదా మీసేవ కేంద్రాల ద్వారా, మై జిడ బ్ల్యూఎంసి మొబైల్ యాప్ ద్వారా లేదా https://gwmc.gov .in/cdmataxenquiry.aspx ద్వారా పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు, నాయిని



హనుమకొండ ,మార్చి 30, మెజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు ,నాయిని రాజేందర్ రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వావసు నామ సంవత్సరం లో భద్రకాళి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. తొలుత ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లకు. ఘన స్వాగతం పలికారు.అనంతరం లక్ష పూల అర్చన సందర్భంగా అమ్మవారికి లక్షపూల కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు ను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శేష భారతి కి 'ఆగమాడునికి' బిరుదు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు లు శాలువాతో సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న షిరిడి సాయినాధుకి ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి చెరువులో నుంచి తీస్తున్న పూడిక తీతను పరిశీలించి ఆలయ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ 'శ్రీ విశ్వావసు నామ''₹ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ 'శ్రీ విశ్వావసు నామ'' సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, రుగ్వేద్ రెడ్డి, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో పని చేస్తా



## ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చేపూరి చిరంజీవి

స్టేషన్ ఘనపూర్, మార్చి30,మేజర్ న్యూస్(సూర్య): టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం చిరంజీవి సహృద య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, నాయకులు చాడ రాజ్ కుమార్, నలిమేల ఏలీయా,వక్కల రాజు, టి.రాజు తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది




వరంగల్ లీగల్: మార్చి 30 :మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ ,హను మకొండ జిల్లాల న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.భద్రకాళి దేవస్థాన అర్చకులు గణేష్ శాస్త్రి శ్రీ విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉగాది ప్రసాదాన్ని న్యాయవాదులకు అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు, హనుమకొండ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్, సంయుక్త కార్యదర్శి మంద విజేందర్ పటేల్, మహిళ సంయుక్త కార్యదర్శి జంగ స్వప్న, బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్, బి జయకర్, పనింద్ర భార్గవ్, ప్రభుత్వ న్యాయవాది కె నరసింహారావు, ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ ల కార్యవర్గాలు, హనుమకొండ జిల్లా కోర్టు ఉద్యోగుల సం ఘం అధ్యక్షులు బుచ్చిబాబు, సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరా వు, హేమ సుందర్ రెడ్డి, ముద్దసాని సహోదర రెడ్డి, ఆర్. భాస్కర రెడ్డి,పులి సత్యనారాయణ, అల్లం నాగరాజు,వలస సుధీర్, శ్రీకాంత్, తాటికొండ కృష్ణమూర్తి, చిర్ర సాంబశివరాజు గౌడ్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.






# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## డాక్టర్ సత్య శారద

### అందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష

వరంగల్, మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ఎంతో నిష్ఠతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాస విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# శ్రీ మత్స్యగిరి స్వామి దేవాల యంలో పంచాంగ శ్రవణం



శాయంపేట, మార్చి 30, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని అతి శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం దేవాలయంలో అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి పంచాంగ శ్రవణం చేసినారు. ఈ సంవత్సరము సూర్యుడు రాజు అగుట వలన నాయకుల మధ్య పరస్పర విరోధము తీవ్రంగా ఉంటుందని మంత్రి చంద్రుడు ఆగుటచే పంటలు మామూలుగా పండుతాయని ఆహార ధాన్యాల కొరత ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సామల బిక్షపతి, వినుకొండ శంకరాచారి, ఏం శెట్టి ప్రభాకర్,నల్లెల్ల విజేందర్, గాదే రాజేందర్,బాసాని చంద్రమౌళి,దిండుగాల వంశీ, బెరుగు రాజు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్హార్ లో ఘనంగా ఉగాది వేడుకలు



## గీసుగొండ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు



గీసుగొండ మార్చి 30 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా, ఘనంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు.దేవాలయ ప్రధాన అర్చకులు వేదాంతం నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు సమకూర్చగా, పాకాల ప్రభాకర శర్మ ప్రజలకు పంచాంగ శ్రవణం వినిపించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు రామా కుమారస్వామి,బండారు నరేందర్, తాటికొండ బ్రహ్మాచారి,పాకాల శ్రీనివాస్, కర్ణకంటి రాంమూర్తి -రజిత దంపతులు, వీరాటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీతా బ్రదర్స్,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



గణపురం రూరల్ మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ధర్మరావుపేట శ్రీ ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం ధర్మారావుపేట గ్రామంలో గ్రామదేవతలు బొడ్రాయి భూలక్ష్మి మహాలక్ష్మి తో పాటు పోచమ్మ తల్లి పోతారాజులకు నూతన వస్త్రాలతో పాటు దూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ చేతుల మీదుగా ఈ పూజా కార్యక్రమాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ దూలం శంకర్ ఆకుల దామోదర్ బెనికి రాజేందర్ సింగం రాజవీరు ఆరెందాల శంకరయ్య రాజోజ్ రమేష్ మహిళలు పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

## విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం

మల్హార్, మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య : విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, కొయ్యూరు, ఎడ్లపల్లి, వల్లెంకుంట రుద్రారం తదతర గ్రామాల్లో ప్రజలు ఉగాది వేడుకలు





ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మ, సంతోష్ లు పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ప్రజలు తమ తమ ఇళ్లల్లో ఉదయమే తలస్నానం ఆచరించి ఇంటి గుమ్మాలకు మామిడి ఆకుల తోరణాలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుఖదుఃఖాలకు ప్రతిగా నిలిచే షడ్రుచుల ఉగాది పచ్చడి, బచ్చాలు ఆరగించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో పచ్చని మామిడి తోరణాలతో ఉగాది వేడుకలు అందరి ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణం

నడి కూడ మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య:స్వస్తి శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణం నడికుడ మండలం వరికొల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 10.30 గంటలకు నడికూడ వాసవి క్లబ్ వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం విని తరువాత ఉగాది పచ్చడి బక్షాలు ప్రసాదం తీసుకొని ఆ రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనితా క్లబ్ అధ్యక్షులు. యాంసాని. వీణశ్రీ, బల్లు రమేష్ ప్రధాన కార్యదర్శి. యాంసాని. వెంకటేష్ కార్యవర్గ సభ్యులు. దోమకుంట్ల. శ్రీకాంత్, చంద్రమౌళి,రమేష్, శ్రీనివాస్, సదానందం,వీరేషలింగం, విద్యాసాగర్, బల్లు. హారిక, ధనలక్ష్మి, సావిత్రి పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన దైవిక్



తరిగొప్పుల మార్చి 30 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మండల కేంద్రానికి చెందిన బానోత్ దైవిక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి సైనిక్ స్కూలుకు ఎంపికయ్యాడు సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మంజుల అనిల్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు మండల ప్రజలతో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు దైవికకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాణం తీసిన... ఈత సరదా

## చెరువులో మునిగి యువకుడు మృతి

## పండుగ వేళ చెల్పూర్ లో విషాదం



గణపురం మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ఈతసరదా ఓ యువకుడి ప్రాణం తీసింది. ఉగాది పండుగకు ఇంటికి వచ్చి స్నేహితులతో కలిసి గణసముద్రం సరస్సులోకి వచ్చి మత్తడి వద్ద స్నానం చేస్తూ మృత్యువాత పడ్డ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చెల్పూర్ గ్రామానికి చెందిన ఎల్లండి విజయ్ (26) స్నేహితులతో కలిసి మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు మత్తడిలో స్నానానికి వచ్చారు. ఈ క్రమంలో చిన్న మత్తడిలో కాలువలో జారీ పడిపోయాడు. విజయ్ కి ఈత రాకపోడంతో పాటు బండ మధ్యలో ఇరుక్కు పోవడం తో మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాద విషయం



తెలుసుకున్న స్థానిక ఎస్సై రేఖ అశోక్ ఘటనా స్థలానికి చెరుకొని రెస్క్యూ టీంను రప్పించి మృత దేహాన్ని బయటకు తీసి, పోస్ట్ మార్టం నిమిత్తం భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి కి తరలించారు. మృతుడు విజయ్ హైదరాబాదులో ప్రవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడని తెలిసింది. కాగా, పండగకి స్వగ్రామానికి వచ్చిన విజయ్ సరదాగా ఈత కోసం వచ్చి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. విజయ్ మృతితో చెల్పూర్ గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. ప్రమాద విషయమై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష్మారెడ్డి పల్లిలో ఘనంగా పంచాంగ శ్రవణం



## వేద పండితులకు సన్మానం

గణపురం రూరల్ మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ఉగాదివిశ్వావసు నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి లో ఆదివారం ఘనంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో వేద పండితులు సంపత్ కుమార్ శర్మ, రఘు కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సరం పంచాంగశ్రవణం లో ఈ సంవత్సరం రాశి ఫలాల వివరాలను వెల్లడించారు.గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామ పెద్ద మాజీ సర్పంచ్ దివంగత ఒద్దుల చంద్రారెడ్డి గ ఇంటివద్ద ఆచారం ప్రకారం ఏడేళ్ళి మల్లారెడ్డి నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో పంచాంగశ్రవణంలో గ్రామస్తులు పాల్గొన్నారు అనంతరం వేద పండితులను ఘనంగా సన్మానించారు.



# రాయపర్తి లో ఘనంగా విశ్వావసు నామ సంవత్సరం



రాయపర్తి మార్చి 30 (మేజర్ న్యూస్ సూర్య) : శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆదివారం అన్ని గ్రామాలలో ప్రజలు ఆలయాలలో తమ ఇళ్లలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉగాది వేడుకలు పురస్కరించుకుని గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది గ్రామాలలోని ఇంటింటికి మామిడి తోరణాలతో అలంకరించి ఇంటి ముందట రంగురంగుల ముగ్గులు వేసుకుని వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు తమ యొక్క వస్తువులకు వాహనాలకు కంకణాలను కట్టుకొని పసుపు గంధం కుంకుమ బొట్లతో అలంకరించారు గ్రామాలలో రైతులు తమ పనిముట్లను శుభ్రం చేసుకుని వాటికి ప్రత్యేక పూజలు చేసి కంకణాలను కట్టుకున్నారు ఆడపడుచులు ఉగాది పండుగకు ఎంతో ప్రీతిపదమైన మామిడికాయ తీపి వగరు చేదు కారంతో కలిపిన ఉగాది పచ్చడి తోపాటు బచ్చాలు చేసుకుని ఇంటిల్లిపాది ఇంటిలోని దేవతలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి కుటుంబ సభ్యులతో ఆరగించారు గ్రామాల్లోని ఆలయాలతో పాటు గ్రామపంచాయతీల ముందు పురోహితుల చేత ఉగాది పంచాంగాన్ని చదివించి ఈ సంవత్సరం యొక్క ఫలితాలను తెలుసుకున్నారు ఈ సంవత్సరం వర్షాలు అధికముగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని రైతులకు ఈ సంవత్సరం శుభసూచకమని పురహితులు పంచాంగం ద్వారా తెలియజేశారు దీంతో రైతులలో ఆనందం నెలకొంది ఈ సంవత్సరం అంతా మంచి జరగాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు



## మంత్రి సీతక్క కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 30 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ మంత్రి దనసరి సీతక్కని ఆదివారం మర్యాదగాపూర్వకంగా ములుగు జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కలిసి శ్రీ విశ్వసునామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాచారం లో ఇఫ్తార్ విందు



మల్హార్,మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్రావు మండల పరదిలోని నాచారం గ్రామంలో ఆదివారం ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ఒక్కపొద్దు ఉపవాసాలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మల్హార్ రావు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మావురపు వెంకన్న పాల్గొని ముస్లిం సోదరుల చేత ఉపవాస దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

కాళేశ్వరం మార్చి 30 (మేజర్ న్యూ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తిశ్వర స్వామి దేవస్థానం లో ఉగాది శ్రీ విశ్వా వసు నామ తెలుగు నూతన సంవత్సరము సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు టి. కృష్ణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆలయ ఉప ప్రధానార్చకులు పనకంటి పణీంద్ర శర్మ పంచాంగ శ్రవనం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వేద పండితులు వైకుంఠ పాండా,సుబ్రహ్మాణ్య శర్మ ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ మరియు కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నాగలి పట్టిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మార్చి 30, మేజర్ సూర్య న్యూస్: ఉగాది పండుగ పురస్కరిం చుకొని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆవులకు అన్నదానం నిర్వహించారు. దత్తగుడిలో పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం గ్రామంలో ఎడ్లకు పూజలు నిర్వహించి, వ్యవసాయ క్షేత్రంలో సాగుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తన వ్యవసాయ క్షేత్రంలో అలంకరించిన ఎడ్లను పూజించి పలుగు నాగులపట్టి సాగుబాటి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి శ్రీధర్ బాబు

మహాదేవపూర్ మార్చ్ 30 ( మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని వార్షిక బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా మహాదేవపూర్ లోని మసీదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.మైనార్టీ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సఫలం చేసేందుకు మైనార్టీలు కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. పదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మైనార్టీ కార్పొరేషన్, ఫైనాన్స్ ద్వారా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.





రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు అందరూ బాగుండాలని ఉపవాసాలు ఉన్నారన్నారు. రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ నెల రోజుల ఉపవాస దీక్ష లు ముగిసాయన్నారు.మంత్రి శ్రీధర్ బాబు కు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈద్ ముబారక్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 20, మేజర్ న్యూస్ సూర్య: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అనినెల రోజుల పాటు ముస్లిం సోదరి సోదరమనులు కఠినమైన నియమ నిష్ఠలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు .నెల రోజుల ఉపవాస దీక్ష ల అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో ఆనందం గా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ ఆశ్విని తానాజీ వాఖడే

### ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబెట్ సువర్ణ ఆవకాశం ఈ ఒక్కరోజు మాత్రమే



వరంగల్ టౌన్ ,మార్చి 30 ,మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రిబెట్ సువర్ణ ఆవకాశం కేవలం నేడు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ ఆశ్విని తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీన సెలవు ఉన్నప్పటికీ బల్దియా పరిధిలో ఏర్పాటు చేసిన 10 ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లు, పనిచేస్తాయని, ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రిబెట్ తో ఈరోజు వరకు మాత్రమే ఉన్న ఈ సువర్ణ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లింపు లు ప్లాట్ల క్రమబద్దీకరణ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## ఎమ్మెల్యే రేవూరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



పరకాల, మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆదివారం పరకాల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పసుల రమేష్, గోల్కొండ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అలీ, మచ్చ సుమన్ , మంద వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన పోకల శ్రీనివాస్,రేణుక దంపతులు...




కేసముద్రం, మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది సంవత్సర సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోకల శ్రీనివాస్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోకల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన నాటినుండి ప్రతి సంవత్సరం ఉగాది రోజున నూతన పట్టువస్త్రాలను సమర్పిస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోకల రాంచరణ్ వర్మ, ఆలయ పూజారి హరిఓం మిశ్రా అర్చక బృందం, ఆలయ నిర్వాహకుడు కొనకటి హరీష్ పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల వెంకన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుమారుడు రవిచంద్రతో కలిసి పదవ తరగతి చదువుకున్న 2013-2014 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం మృతుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆపదలో మేమున్నామంటూ ముందుకు వచ్చి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 13,000/- రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో,రచన, షేక్ యాకుబ్ పాషా, సాయి,రఘు,అశోక్,శ్రీకాంత్,రాకేష్ లు పాల్గొన్నారు.

# కవుల నిలయం పాలకుర్తి




## ఈ ప్రాంతానికి చెందిన కవి కళాకారుడు మాన్యపు భుజేందర్ కు ఉగాది పురస్కారం కవి సత్కారం

పాలకుర్తి మార్చ్ 30 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా కేంద్రంలోని విజయ వేడుకల మందిరంలో జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు ఉగాది కవి సమ్మేళనం జరిగింది. ఈ ఉగాది కవి సమ్మేళనం లో కవుల నిలయమైనటువంటి పాలకుర్తి ప్రాంతానికి చెందిన కవి, కళాకారుడు మాన్యపు భుజేందర్ పాల్గొని ఓ విశ్వవసు స్వాగతం సుస్వాగతం అనే సామాజిక కవిత గానం చేయగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనగామ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, జరసం అధ్యక్షులు ఐలా సోమనర్సిమాచారి, కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు గుడి కందుల కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వర చారి, కవి వ్యాఖ్యాత డాక్టర్ వేముల సదానందం, రంగరాజు శ్రీనివాసరావు, నిమ్మ జైపాల్ రెడ్డి, రంగరాజు ప్రసాదు, చేతుల మీదుగా ఉగాది పురస్కారం కవి సత్కారం భుజేందర్ అందుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సోమన, పోతన, వాల్మీకి, లాంటి గొప్ప సాహితీమూర్తులు పుట్టిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని ఆ ప్రాంతానికి చెందిన కవి మాన్యపు భుజేందర్ ఆ కవుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని సాహిత్య రంగంలో ముందుకెళ్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన కవులు కళాకారులు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





పాలకుర్తి మార్చ్ 30 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2025 సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి హాజరయ్యారు.సంప్రదాయరీతిలో పంచాంగ శ్రవణం జరిగింది. ఇందులో 2025 నూతన సంవత్సరంలోని శుభాశుభాలు, పండుగలు, ముఖ్యమైన తేదీల వివరాలను బ్రాహ్మణులు శ్రవణంగా వినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉగాది మన తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే మహా పర్వదినమని, ఇది కొత్త ఆశలు, కొత్త అవకాశాలకు నాంది చెప్తుందని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శుభం, సంతోషం, ఆరోగ్యం నింపాలని ఆశిస్తున్నానని, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల సమన్వయంతో ముందుకు సాగుతామని, మహిళల స్థానం మరింత బలోపేతం చేస్తామని, ఈ ఉగాది ప్రతి ఇంట్లో వెలుగు నింపాలని కోరుకున్నారు.ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఉగాది అనేది సంస్కృతి, సంబురం, ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుందని, యువతలో చైతన్యం రగిలించేందుకు ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు అవసరమని, ఈ ఉగాది శుభప్రదం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాల్లు పాల్గొని ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిధులు.....

### - కార్యదర్శి మారగాని బాలకృష్ణ



మరిపెడ,మార్చి 30,మేజర్ న్యూస్(సూర్య):కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ప్రాంతంలో మరుగుదొడ్లు లేని నిరుపేదలకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్క లబ్ధిదారుడు 12 వేల రూపాయల చొప్పున గ్రామ పంచాయతీలకు గాను మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో నిధులు జమ అయినా కానీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో ప్రజలకి అవగాహన కల్పించకపోవడం వలన వారు ఈ పథకాన్ని ఉపయోగించుకో లేకపోయారు.ఈ పథకం కింద వచ్చిన నిధులను ఉపయోగించుకోకపోవడంతో పంచాయతీరాజ్ స్టేట్ ఎకౌంట్ ఆఫీస్ కి ఆ నిధులను తిరిగి జమ చేయాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మరిపెడ మండలంలో ఈ నిధులను ఉపయోగించుకోకపోవడం వలన అన్ని గ్రామాల్లో లక్షల కొద్ది నిధులను తిరిగి స్టేట్ ఆఫీస్ కి జమ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది మరిపెడ మండలంలోని ఉమ్మడి నీరుకుర్తి గ్రామంలో 2,16,000 రూపాయలను ఉమ్మడి ఆనేపురం గ్రామంలోని 8 లక్షల రూపాయలను ఉమ్మడి గుండెపుడి గ్రామంలోని 8 లక్షల రూపాయలను ఉమ్మడి తానంచర్ల గ్రామంలోని 10 లక్షల రూపాయలను మరిపెడ మండలంలోని 44 గ్రామ పంచాయతీలు మొత్తంగా ఒక కోటి రూపాయలు నిధులు తిరిగి వెనకకు పోవడం అధికారుల నిర్లక్ష్యానికి కారణం ఇప్పటికైనా ఎంపీడీవో, కార్యదర్శిలు క్షేత్రస్థాయిలో విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరిగే విధంగా చూడాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, నారాయణ,అంజి తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న దేవాలయంలో హుండీ చోరీ

### - సుమారు రూ.50 వేలు ఉన్నట్లు వెల్లడి



మరిపెడ,మార్చి 30,మేజర్ న్యూస్(సూర్య):యాదవుల ఆరాధ్యదైవం అయిన మల్లన్న దేవాలయంలో సుమారు రూ.50 వేలు ఉన్న హుండీ చోరీకి గురైంది.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం రాత్రి చోటు చేసుకుంది.యాదవ కులస్తుల కథనం ప్రకారం... వీరారం గ్రామ శివారులో యాదవుల ఆరాధ్యదైవం మల్లయన్న దేవాలయం గతంలో నిర్మించి ఈ క్రమంలో ప్రతీ వారం కులమతాలకు అతీతంగా ఆయలంలో పూజలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో ఉగాధి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని యాదవ కులస్తులైన నలబోతు నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేయడానికి తాళంచెవి తీసుకుని గుడి వద్దకు వెళ్లాడు.గుడి తలుపులకు ఉన్న తాళం పగుళగొట్టి తెరుచుకొని ఉన్నాయి. ఆలయంలోని వెళ్లి చూడగా హుండీ అపహరణకు గురైంది.ఈ విషయాన్ని గ్రామంలోని కుల పెద్దలకు తెలియజేయడంతో కుల పెద్దలు బుర్ర యాదగిరి, చింతల లింగయ్య,బుర్ర వెంకన్న వెళ్లి గుడినిపరిశీలించారు. అపహరణకు గురైన హుండీలో సుమారు రూ.50 వేలు ఉన్నట్లు తెలిపారు. మూడు ఏళ్ల క్రితం కూడా ఇదే మల్లన్న గుడిలో హుండీ పగల గొట్టి డబ్బులు అపహరించుకొని పోయారని, ఇటీవల పెద్దమ్మ తల్లి ఆలయంలో కూడా హుండీ డబ్బులు దొంగిలించుకొని పోయారని తెలిపారు. గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారని,వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని యాదవ కుల పెద్దలు కోరారు.ఈ విషయాన్ని మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు కుల పెద్దలు బొల్లం వెంకన్న,బుర్ర యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ చింతల లింయ్య,బుర్ర వెంకన్న తెలిపారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం





## అనంతరం పంచాంగ శ్రవణం వినిపించినటువంటి వేద పండితులకు సన్మానం

పాలకుర్తి మార్చ్ 20 మేజర్ న్యూస్ (సూర్య)విశ్వావసు తెలుగు నామ సంవత్సరాది ఉగాది పండుగ పర్వదిన సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గల పంచగుళ్ల వద్ద పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మరియు మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.స్పష్టంగా పండుగలు శుభకార్యాలు ఈ సంవత్సరంలో జరిగే లాభనష్టాలు ఆదాయ వ్యయాలు ,రాజ్య పూజ్యం,అవమానాలు రైతులకు పంటలో దిగుబాటు,వ్యాపారాల అభివృద్ధి, కరువు కాటకాలు వంటి వాటిపై స్పష్టంగా వివరించారు.అనంతరం పంచాంగ శ్రవణం వినిపించినటువంటి పండితులు గంగు నవీన్ శర్మ గంగు శ్రవణ్ శర్మ ,గంగు.దీపక్ శర్మ,గంగు రఘు శర్మ, పర్వతప్పయ్య ల కు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిదర జగదీశ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్, జిల్లా నాయకులు బజ్జురి వేణుగోపాల్, తమ్మి కృష్ణమూర్తి,నంగునూరి రవీందర్, ఇమ్మడి దామోదర్, మారం శ్రీనివాస్, రాపాక రమేష్, దొడ్డ వెంకటేశ్వర్లు,పబ్బ సంతోష్, అల్లాడి వెంకటేశ్వర్లు,బొగ్గారాపు నాగరాజు, మాధంశెట్టి భాస్కర్, రాపాక ఉపేందర్, బిజ్జల సోమన్న,రాపాక సోమన్న మరియు ఆర్యవైశ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపాలి- తిరునగిరి రఘు



## పంచాంగ శ్రవణంలోభగవద్గీత పంపిణీ......

నెల్లికుదురుమార్చి30మేజర్ న్యూస్(సూర్య) నేటి యువతరంలోని యువతహిందూధర్మం, ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపాలని తిరునగిరి రఘు అన్నారు.ఆదివారంమండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలోఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులఆధ్వర్యంలోవేద పండితులు వెలకూచి చంద్రప్రకాష్ నిర్వహించిన పంచాంగ శ్రవణంఅనంతరం మండల కేంద్రానికి చెందిన తిరునగిరి రఘుభగవద్గీత గ్రంథంలనుపంపిణీ చేసి,యువతను ఉద్దేశించిమాట్లాడుతూ మన హిందూ ధర్మాన్నిప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, భగవద్గీతలోని ఆధ్యాత్మికతనుపెంపొందిస్తూ పెద్దవాళ్ల నుండి చిన్నపిల్లల వరకుభగవద్గీతను చదవడం దినచర్యగా మారేలాప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు.ఈ ఏడాదిలోసుమారు 200 భగవద్గీతగ్రంథాలనుపంపిణీచేశామని అన్నారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘ నాయకులువెన్నాకుల ఉపేందర్,సలుగు హనుమంతు,గొట్టిముక్కుల ఆదిరెడ్డి,వీరగాని మల్లేశం గౌడ్,సలుగు శ్రీనివాస్,శీలం సోమయ్య, గుండ్లపల్లి మధుకర్,గడ్డం యాలాద్రి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగయా రంజాన్.. నేడే ఈద్-ఉల్-ఫితర్



- నెల రోజుల ఉపవాస దీక్ష ముగింపు
- కాంతులీనుతున్న మసీదులు,ఈద్గాలు
- పలకరించిన నెలవంక

మరిపెడ,మార్చి30,మేజర్ న్యూస్(సూర్య):ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగను సోమవారం అత్యంత వైభవంగా జరుపుకోనున్నారు.నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షలను నేటితో విడువనున్నారు.ఆకాశ తీరంలో ఆదివారం రాత్రి నెలవంక అగుపించడంతో ముస్లిం ప్రవక్తలు,మత పెద్దలు రంజాన్ పర్వదినాన్ని ప్రకటించారు.మనసుని దైవచింతనకు ప్రేరేపించే సందర్భం.. రోజా ఉపవాస దీక్షలు,ఆత్మీయతను అలింగనం చేసుకునే సత్సంప్రదాయమే రంజాన్‌గా చెప్పుకోవచ్చు.ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రెండు పండుగలలో మొదటిది రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్).ఇప్పటికే మసీదులు, ప్రార్ధనలు(నమాజ్) చేసే ఈద్గా మైదానాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న జామా (మర్కస్)మసీద్,హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం మసీద్ - యే - రహమానియా,ఈద్గా బజార్ ఫాతిమా మసీద్,మైనార్టీ కాలనీ మసీద్ - యే- క్యూబా మసీద్, మరిపెడ గ్రామంలో ఉన్న. మసీదులను వివిధ రకాల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### లబ్ధిదారులకు చెక్కుల అందజేత



భీమదేవరపల్లి, మార్చి 30(మేజర్ న్యూస్ సూర్య):సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన గోనెల ధనలక్ష్మి కి రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులతో కలిసి అందించారు. అర్హత గల పేద ప్రజలందరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, బొల్లి సుమన్, సదానందం, డబ్బా శంకర్, పోగుల శ్రీకాంత్, దస్తరి శ్రవణ్ కుమార్, పోల్సాని గోపాల్ రావు, ఆసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ ఆలయంలో పంచాంగ శ్రవణం



భీమదేవరపల్లి, మార్చి 30(మేజర్ న్యూస్ సూర్య):విశ్వావసు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు గుడ్ల అంజయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. తెలుగు నూతన సంవత్సరంలో వచ్చే పండుగలు, శుభకార్యాలు, లాభనష్టాలు, ఆదాయ వ్యయాలు, వ్యాపారాల అభివృద్ధి, కరువు కాటకాలు, అతివృష్టి, అనావృష్టి, వర్షాలు, రాజ్య పూజ్యం, అవమానాలు తదితర అంశాలను స్పష్టంగా వినిపించారు. ఈ పంచాంగ శ్రవణంలో ఆలయ అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, సందీప్, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా విశ్వావసునామ సంవత్సర 'ఉగాధి' వేడుకలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. పంచాంగా శ్రవణాలు

ములుగురూరల్, మార్చ్ 30 ( మేజర్ న్యూస్ సూర్య) : తెలుగు నూతన సంవత్సరం ఉగాధి వేడుకలు మండల వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. విశ్వావసు నామ సంత్సరం ఉగాధి వేడుకలను పురస్కరించుకొని ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. మామిడాకు తోరణాలు.. షడ్రులతో కూడిన పచ్చడి, భక్షాలు పిండివంటలతో ప్రతీ ఇంటా ఉగాది సందడి కనిపించింది. అదే విధంగా తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు భక్తులకు పంచాంగ శ్రవణం చేశారు. కాగా భక్తులు నూతన పంచాంగం ప్రకారం గ్రహాల సంచారం, రాశిఫలాలు, వర్షపాతం, పాడిపంటలు తదితర విషయాలను పండితులను అడిగి తెలుసుకున్నారు. ములుగులోని శ్రీ సీతారామాంజనేయస్వామి (శ్రీక్షేత్రం), శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు, శేషాచార్యులు పంచాంగ శ్రవణాలు వినిపించి ఏడాది కాలం ఏవిధంగా ఉంటుందో వినిపించారు. శ్రీక్షేత్రంలో ఆలయ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు తోట తిరుపతి, కొత్తపల్లి బాబురావు, సూర కిషన్, అగ్గిమెట్ల శ్రీను, గై నర్సయ్య, బొంతల రాజు, కాపిడి ప్రభాకర్, బోళ్ల రవి, బొంగు సూరయ్య, గొర్రె శ్రీను, పూదరి రవి, కన్నెవేన అయిలయ్య, కాగితపు శ్రీను, తిరుపతి,



శ్రీరామాలయంలో ఆవుల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా మేడి కొండ వెంకట్ రెడ్డి, సానికొమ్మ రమణారెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.





## బుగులు వేంకటేశ్వర స్వామికి

# డీసీపీ దంపతుల ప్రత్యేక పూజలు



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) మార్చి30,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలోవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిననం పురష్కరించుకొనిఆదివారం శ్రీ స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి అధిక భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగినది.ఈ సందర్భంగా జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ దంపతులు, చిల్పూర్ ఖిజీ నవీన్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములు కార్యనిర్వాహణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు , ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్ , అర్చకులు బి .రవీందర్ శర్మ , కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారము అందుకున్న కామిడి సతీష్ రెడ్డి



టేకుమట్ల మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య :సామాజిక సేవా రంగము తో పాటు వ్యాసకర్త గా రక్త దాత గా విబిన్న రంగాలలో రాణిస్తున్న ప్రభుత్వ టీచర్ కామిడి సతీష్ రెడ్డి కి ఉగాది పర్వ దిన సందర్భంగా వివేకానంద సేవా సమితి భూపాల్ పల్లి లోని పుష్ప గ్రాండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఉగాది అవార్డు ల ప్రదాన కార్యక్రమం లో చిట్యాల్ మండలం జడల్ పేట గ్రామానికి చెందిన కామిడి సతీష్ రెడ్డి ని భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రముఖ సినీ హాస్య నటులు డి ఎస్ నంద ఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత ఎన్ ఎస్ సంపత్ రావు సిరికొండ తిరుపతి రావు వివేకానంద సేవా సమితి అధ్య క్షులు కొలుగూరి సంజీవ రావు తదితరులు ఘనంగ్ సన్మానించి అవార్డు ప్రధానం చేసారు సతీష్ రెడ్డి మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా చేస్తున్నారు సతీష్ రెడ్డి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడము పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.